కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త

కన్న కూతుళ్ల ముందే దారుణం

తుకారాంగేట్ పీఎస్ పరిధిలో ఘటన

సికింద్రాబాద్, జూన్ 19: కట్టుకున్న భార్యను పిల్లల ముందే భర్త విచక్షణారహితంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. కూతుళ్లు ఎంత ఏడ్చినా..పట్టించుకోకుండా భార్యను హతమార్చి పారిపోయాడు. ఈ ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. రామగుండంలోని ధర్మారం రోడ్డు బసంత్‌నగర్‌కు చెందిన లక్ష్మణ్(34), రోజా(31) దంపతులు. వీరి వివాహం పదేండ్ల కిందట జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. మద్యానికి బానిసైన లక్ష్మణ్ నిత్యం భార్యతో గొడవ పడ్డాడు. దీంతో రోజా భర్తను వదిలేసి తన పిల్లలు, తల్లి లక్ష్మమ్మతో కలిసి ఏడాదిన్నర కిందట హైదరాబాద్‌కు వచ్చి.. నాలుగు నెలలుగా అడ్డగుట్టలోని రెండు గుళ్ల సమీపంలో ఇల్లు అద్దెకు తీసుకొని తల్లి, కూతుళ్లతో కలిసి ఉంటున్నది. రోజా సికింద్రాబాద్‌లోని ఓ బట్టల దుకాణంలో పనిచేస్తుండగా.. ఆమె తల్లి లక్ష్మమ్మ స్థానికంగా ఉన్న ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.

ఇదిలా ఉండగా.. ఇరవై రోజుల కిందట రోజా రామగుండం వెళ్లి తన భర్త లక్ష్మణ్‌ను అడ్డగుట్టకు తీసుకొచ్చింది. అయినా.. లక్ష్మణ్ ప్రవర్తనలో మార్పురాలేదు. నిత్యం మద్యం తాగి వచ్చి భార్య, అత్తతో గొడవ పడ్డాడు. అడ్డగుట్టలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పనిచేస్తున్న అత్త లక్ష్మమ్మతో మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో గొడవ పడ్డాడు. అదే ఆవేశంతో ఇంటికి వచ్చి భార్యతో కూడా గొడవ పెట్టుకున్నాడు. ఆ సమయంలో రోజా వంట చేసేందుకు కూరగాయలు తరుగుతోంది. ఇద్దరు కుమార్తెలు కూడా ఇంట్లోనే ఆడుకుంటున్నారు. కోపంతో ఉన్న లక్ష్మణ్ కూరగాయలు కోసే కత్తితో రోజా కడుపులో పొడిచాడు. తల్లిని చూసి పిల్లలు బోరున విలపిస్తున్నా.. కనికరం లేకుండా విచక్షణా రహితంగా కాలుపై, ముఖంపై కూడా కత్తితో పొడిచి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలను తీసుకొని అడ్డగుట్ట డీ సెక్షన్ కమిటీ హాలు వైపు వెళ్లాడు. అక్కడ పార్క్ చేసి ఉన్న ఒక ఆటో వద్ద పిల్లలను వదిలేసి, అక్కడి నుంచి పరిగెత్తుకుంటూ వెళ్లిపోయాడు. పిల్లలు ఏడవడాన్ని గమనించిన స్థానికులు విషయం తెలుసుకొని తుకారాంగేట్ పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతురాలి తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దొంగిలించిన సొత్తు పంపకంలో విభేదాలు.. హత్య

అమీర్‌పేట, జూన్ 19: దొంగిలించిన సొత్తు పంపకాల విషయంలో ఇద్దరు దొంగల మధ్య తలెత్తిన వివాదం హత్యకు దారితీసింది. ఈ ఘటన సనత్‌నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఏజీకాలనీ సమీపంలోని నేతాజీనగర్‌కు చెందిన సయ్యద్ అజహర్ (22), ఎర్రగడ్డకు చెందిన మహ్మద్ ఆసిఫ్ (23) తోడు దొంగలు. నగరంలోని పలు పీఎస్‌ల పరిధిలో వీరిద్దరు కలిసి దొంగతనాలు చేశారు. చోరీ చేసిన సొత్తును విక్రయించి సొమ్ము చేసుకున్నారు. 2023లో సనత్‌నగర్ పీఎస్ పరిధిలో కూడా వీరిపై కేసు నమోదైంది. చోరీ సొత్తును పంచుకునే విషయంలో ఇటీవల వీరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత వీరిద్దరు భరత్‌నగర్ ఎంఎంటీఎస్ స్టేషన్ సమీపంలోని చెట్ల పొదల్లోకి వెళ్లి మద్యం సేవించి ఘర్షణకు దిగారు. మహ్మద్ ఆసిఫ్ బండరాళ్లతో అజహర్ తలపై మోది హత్య చేసి, అక్కడి నుంచి పారిపోయాడు. అజహర్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బుధవారం మధ్యాహ్నం బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అదే సమయంలో మహ్మద్ ఆసిఫ్ ఎర్రగడ్డలోని తన మిత్రుడు అజీజ్‌కు ఫోన్ చేసి.. మద్యం మత్తులో అజహర్‌ను హత్య చేసినట్టు చెప్పడంతో ఈ విషయం పోలీసులకు చేరింది. బోరబండ పోలీసులు వెంటనే సనత్‌నగర్ పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని చెట్ల పొదల మధ్య ఉన్న అజహర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న సనత్‌నగర్ పోలీసులు పరారీలో ఉన్న మహ్మద్ ఆసిఫ్ కోసం గాలిస్తున్నారు.

కన్న కూతురునే చంపేశాడు

మియాపూర్ ఠాణా పరిధిలో ఘటన

బానోత్ నరేశ్ (ఫైల్)

మియాపూర్ , జూన్ 19: మద్యానికి బానిసై.. నిత్యం అశ్లీల చిత్రాలు చూస్తూ.. తన కామవాంఛ తీర్చుకునేందుకు ఏకంగా కన్న కూతురిపైనే కన్నేశాడు. వావి వరసలు మరిచి.. తన వాంఛను తీర్చమని కోరడమే కాకుండా.. కాదన్నందుకు ఏకంగా సొంత కూతురునే అతి కిరాతకంగా హత్య చేశాడా తండ్రి. ఆపై ఏమీ ఎరగనట్లు తన కూతురు కనిపించడం లేదంటూ పోలీసులను తప్పుదోవ పట్టించేలా ఠాణాలో ఫిర్యాదు చేశాడు. నివాస ప్రాంతంలోని చెట్ల పొదల్లో కుళ్లిన స్థితిలో ఉన్న ఓ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచార మిచ్చారు. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి.. పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కోరిక తీర్చనందుకు కన్న తండ్రే కూతురిని హత్య చేసినట్లు వెల్లడైంది. ఈ ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో జరిగింది. మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ దుర్గా రామలింగ ప్రసాద్, ఎస్ఐ రాజుతో కలిసి మియాపూర్ ఏసీపీ నర్సింహారావు ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

మియాపూర్‌కు చెందిన బానోత్ నరేశ్ (35) ఈ నెల 7న తన 13 ఏండ్ల కూతురు అదృశ్యమైనట్లు మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. 13న నడిగడ్డ తండా సమీపంలోని చెట్ల పొదల్లో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఆనవాళ్ల ప్రకారం తప్పిపోయిన బాలిక (13)గా కుటుంబ సభ్యులు గుర్తించారు. హత్య కేసుగా నమోదు చేసిన పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయి విచారణతో పాటు సీసీ టీవీ పుటేజీలను పరిశీలించారు. బాలిక తండ్రి నరేశ్ తన 13 ఏండ్ల కూతురును వంట చెరుకు తీసుకువద్దామంటూ చెప్పి తన ద్విచక్ర వాహనంపై నడిగడ్డ తండా సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లినట్లు గుర్తించారు. అక్కడ తన కామ వాంఛను కూతురుకు చెప్పడంతో వ్యతిరేకించి బిగ్గరగా అరిచింది. తన దురాలోచన గురించి కూతురు అందరికీ చెబుతుందన్న భయంతో జుట్టు పట్టి నేలకేసి కొట్టాడు. ముక్కులో నుంచి రక్తం కారుతూ అపస్మారక స్థితిలో పడిపోయింది. ఆ తర్వాత పక్కనే ఉన్న బండరాయితో తలపై కొట్టడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం తన ద్విచక్రవాహనంపై కొంత దూరం వెళ్లిన నిందితుడు నరేశ్.. కూతురు మరణించిన విషయాన్ని ధ్రువీకరించుకునేందుకు మరోసారి ఘటనా స్థలానికి వెళ్లి నిర్ధారించుకున్నాడు. ఆ తర్వాత ఇంటికి వెళ్లిన నిందితుడు నరేశ్.. కూతురు కనిపించడం లేదంటూ భార్యకు చెప్పి.. మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. తండ్రే నిందితుడిగా తేల్చారు. ఈ మేరకు నిందితుడు నరేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరం అంగీకరించాడు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీ తరుణ్‌జోషి, తదితరులు

డ్రగ్స్ వాడొద్దు.. దూరంగా ఉండండి

పోలీసులతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేక పోరాటంలో పాల్గొనండి

రాచకొండ సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ): యువత తమ శక్తి యుక్తులను సరైన దారిలో ఉపయోగించుకోవాలని, డ్రగ్స్ మాయలో పడి జీవితాన్ని వృథా చేసుకోవద్దని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి అన్నారు. ఈ నెల 26న నిర్వహించే అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో నిషేధిత మత్తుపదార్థాలను వాడొద్దని, వాటికి వ్యతిరేకంగా తయారు చేసిన ప్రచార పోస్టర్లను కమిషనర్ తరుణ్‌జోషి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి డ్రగ్స్ వాడినా సరే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. డ్రగ్స్‌పై పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా, వినియోగదారులకు సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలుపాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు శాఖతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమష్టిగా కృషిచేయాలని కోరారు. డ్రగ్స్ వినియోగం, వాటి దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ అరవింద్‌బాబు, ఎస్బీ డీసీపీ కరుణాకర్, ఐటీ సెల్ నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అపహరణ.. ఐదేండ్ల జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ప్రేమ, పెండ్లి పేరుతో మాయమాటలు చెప్పి బాలికను అపహరించిన నిందితుడు విసల్ బింద్(20)కు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ.. బాధిత బాలికకు రూ. రెండు లక్షల పరిహారం అందజేయాలని న్యాయసేవా సంస్థను ఆదేశిస్తూ రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీమతి హరీష తీర్పునిచ్చారు. అదనపు పీపీ కోమలత కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన విసల్ బింద్ మంచాల మండలం నోముల గ్రామంలో ఉంటూ.. ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేశాడు. ఈ క్రమంలో పరిచయమైన బాలికకు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి ముగ్గులోకి దింపాడు. 2022, నవంబర్ 5న పాఠశాలకు వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు మంచాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు పెండ్లి పేరుతో బాలికను తీసుకెళ్లిన నిందితుడు విసల్ బింద్‌ను అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం శిక్షవిధిస్తూ తీర్పునిచ్చింది.

ఆసిఫ్‌నగర్ ఏసీపీపై చర్యలు తీసుకోవాలి: సీపీకి ఫిర్యాదు

అబిడ్స్, జూన్ 19: తనపై అకారణంగా దుర్భాషలాడుతూ చేయి చేసుకున్న ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్‌కుమార్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కార్వాన్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అమర్‌సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఏసీపీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పార్టీ నాయకులతో కలిసి సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16న రాత్రి 10.45 గంటల సమయంలో తాను తన కార్యాలయం వద్ద ఉన్న సమయంలో పోలీసులు దౌర్జన్యంగా దుర్భాషలాడుతూ.. వ్యాపార సముదాయాలను మూయిస్తున్నారు. గమనించిన తాను అక్కడికి వెళ్లి ఇంకా షాపులు మూసే సమయం కాలేదని అడిగినట్టు తెలిపారు. ఇతర ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు దుకాణాలు తెరిచి ఉంటాయని అడిగినందుకు ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్‌కుమార్ కారులో నుంచి దిగి, తన పట్ల దుర్భాషలాడుతూ తనపై ప్రజలందరి ముందు చేయి చేసుకున్నాడని వాపోయారు. తాను ఎల్లవేళలా పోలీసులకు సహకరిస్తానని, తన వయస్సును కూడా చూడకుండా అందరి ముందు తనను బలవంతంగా కారులో ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారని తెలిపారు. అకారణంగా తన మీద చేయి చేసుకున్న ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్‌కుమార్‌పై శాఖాపరమైన విచారణ చేసి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు పాండు యాదవ్, డిజాపర్ సింగ్, ఆకుల గోవర్ధన్, బంగారు ప్రకాశ్, న్యాయవాది కరుణాసాగర్, విద్యాసాగర్, ఉదయ్‌కుమార్, వినయ్‌సింగ్, ఆకాశ్ సింగ్, స్రవంత్‌తో పాటు డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిటీలో తొమ్మిది మంది సీఐల బదిలీ

సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ): నగరంలో తొమ్మిది మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. ఇందులో సస్పెన్షన్‌లో ఉన్న వారికి పోస్టింగ్‌లు, ఎస్సై నుంచి సీఐగా పదోన్నతి పొందిన వారిని మల్టీజోన్‌కు పంపించారు. నార్త్‌జోన్ ఎస్బీ సీఐగా పనిచేస్తున్న కరుణాకర్‌రెడ్డిని లాలాగూడ ఎస్‌హెచ్‌ఓ, బండ్లగూడ డీఐ కోనకంచి సత్యనారాయణను అదే స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. సస్పెన్షన్‌కు గురైన పల్లె పద్మను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు, ఎండీ షాకీర్ అలీని అసెంబ్లీ సెక్యూరిటీ, మహేందర్‌రెడ్డికి సిటీ సెక్యూరిటీ వింగ్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది.. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న శ్రీనివాస్‌రావును బండ్లగూడ డీఐగా, పి.మహేందర్‌ను మల్టీజోన్‌కు సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బిడ్డకు జన్మనిచ్చి.. ముగ్గురికి జీవనదానం

ఎం. సునీత (ఫైల్)

ఖైరతాబాద్, జూన్ 19: విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ గృహిణి కోమాలో ఉండగానే పాపకు జన్మనిచ్చి తనువు చాలించింది. ఆమె మరణించినా.. అవయవ దానంతో ముగ్గురికి జీవితాన్నందించింది. కర్నూలు జిల్లాకు చెందిన మద్దికట్ల సునీత (27) గృహిణి. ఆమె భర్త ప్రహ్లాద్ రెడ్డి వ్యాపారి. ఈ నెల 8న భర్తతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడి గాయాలపాలైన సునీతను చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని కిమ్స్ దవాఖానకు తరలించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఆమె తొమ్మిది నెలల గర్భవతి. కిమ్స్ వైద్యులు ఆమెకు ఐసీయూలో చికిత్స అందిస్తూనే గర్భంలో ఉన్న పాపకు ఎలాంటి హాని కలుగకుండా చూశారు. ఆమె కోమాలోనే ఉండగా, ఆడపిల్లకు జన్మనిచ్చింది. సుమారు పది రోజుల పాటు మృత్యువుతో పోరాడింది. అయినా.. ఫలితం లేకపోవడంతో వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, అంగీకరించారు. ఆమె శరీరం నుంచి కాలేయం, రెండు మూత్రపిండాలను సేకరించినట్లు వైద్యులు తెలిపారు.

కార్పొరేటర్‌పై దాడి ఘటన..

ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో కేసు నమోదు

వెంకరావుపనర్, జూన్ 19: వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్‌పై నడి రోడ్డు మీద దాడి జరిగి నెలరోజుల దాటాక ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 10న జవహర్‌నగర్‌కు కార్పొరేటర్ దేదీప్య వెళ్తుండగా.. మార్గమధ్యలో మసీదుగడ్డ వద్ద గొడవను గమనించి ఆమె కారును ఆపారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. కారు అద్దాలను పగులగొట్టారు. ఇదే ప్రాంతానికి చెందిన అజ్జు, ఖాలీద్, మనోజ్, ఆథిల్‌తో పాటు మరి కొంత మంది గుండాలు తనపై దాడి చేసినట్లు ఆమె అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. చివరికి కోర్టు ఆదేశాలతో మధురానగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు అనగా **షేక్ సర్వార్ మరియు షేక్ అక్బర్**, ఇరువురి నివాసం: సర్వార్ నగర్, జిల్రా, హైదరాబాద్-500 067 గార్లు, వారి యొక్క జ్యేష్ఠ సోదరులు అనగా **షేక్ ఇబ్రహీం మరియు షేక్ సలీం** గార్లచే **శ్రీ మొహమ్మద్ తౌసీఫ్ హుస్సేన్**, నివాసం: రాజ్‌నగర్, రాజ్‌భవన్ ఎదురుగా, సోమాజిగూడ గారి పేరున అమలు చేయబడిన డాక్యుమెంట్ నెం. 7053/2023, తేది: 14-09-2023 ప్రకారం GPAలో మరో నలుగురు సహ-యజమానుల పేర్లు తెలియజేయనందున, సదరు GPA డాక్యుమెంట్‌కు వ్యతిరేకంగా అభ్యంతరాలు లేవనెత్తడం జరిగినది. నా క్లయింట్ పై GPA యొక్క రద్దు కొరకు చర్యలు చేపడుతున్నారు. కావున, పై సదరు రిజిస్టర్డ్ GPA ఆధారంగా ఎటువంటి లావాదేవీ కుదుర్చుకోరాదని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సం/- **రామ్ కుమార్ చద్దా, మొహమ్మద్ మోసిన్ అలీ ఖాన్, నిఖిల్ కుమార్ లిల్లి**, న్యాయవాదులు
#13-2-737/1/B, KSN బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్, రహీంపుర, పురానాపూల్, హైదరాబాద్-06 (TS),
సెల్ నెం. 9246557044.

ఒడిశా నుంచి ఢిల్లీకి గంజాయి సరఫరా

నిందితుడి అరెస్టు, గంజాయి స్వాధీనం

మారేడ్‌పల్లి, జూన్ 19: రైల్లో గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును సికింద్రాబాద్ రైల్వే పోలీసులు రట్టు చేశారు. ముగ్గురు నిందితుల్లో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. అరెస్టయిన నిందితుడి వద్ద నుంచి రూ.15 లక్షల విలువజేసే 60 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే డీఎస్పీ జావేద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన దిలీప్ కుమార్ (34) కూలీ. అదే ప్రాంతానికి చెందిన తపన్ వద్ద నుంచి దిలీప్ కుమార్ 60 కిలోల ఎండు గంజాయిని తీసుకున్నాడు. వీరిద్దరు కలిసి గంజాయి సంచులను ఇచ్చాపురం రైల్వే స్టేషన్‌కు తీసుకొచ్చి.. విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు జనరల్ కోచ్‌లో అక్రమంగా తరలిస్తున్నారు. రైలు బుధవారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నది. నిందితుడు దిలీప్ కుమార్ ట్రాలీ సూట్‌కేస్‌లతో అనుమానాస్పదంగా కనిపించాడు. అతడి లగేజీని తనిఖీ చేయగా అందులో.. గంజాయి బయటపడింది. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ఒడిశా రాష్ట్రానికి చెందిన తపన్ వద్ద గంజాయి తీసుకున్నానని, ఈ గంజాయిని ఢిల్లీకి చెందిన బిజయ్‌కి ఇచ్చేందుకు వెళ్తున్నట్టు నిందితుడు చెప్పాడు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని రైల్వే డీఎస్పీ తెలిపారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ.. బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ

శేరిలింగంపల్లి, జూన్ 19: ఉత్తమ శిక్షణ, ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని నమ్మబలికిన ఓ ఐటీ సంస్థ బిచాణా ఎత్తేసింది. దీంతో అందులో పని చేస్తున్న ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఈ ఘటన బుధవారం రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నీహెచ్. వెంకన్న కథనం ప్రకారం.. గచ్చిబౌలిలోని టెలీకాంనగర్‌లో ఉన్న రైల్ వరల్డ్ ఇండియా ప్రై. లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కంపెనీలో మే 24న కార్యకలాపాలు ప్రారంభించారు. ఉద్యోగుల వద్ద సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ. 40 వేల నుంచి రూ. 50 వేల వరకు వసూలు చేశారు. ఐదు రోజులుగా కంపెనీ మూసి ఉండటంతో పాటు మిగతా రాష్ట్రాల్లో సైతం కంపెనీ తమ కార్యకలాపాలను నిలిపివేసినట్లు తెలుసుకున్న ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. పోలీసుల విచారణలో దాదాపు 40 మంది బాధితుల నుంచి సంస్థ రూ.18 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎంత మంది బాధితులు ఉన్నారన్న విషయం తెలియాల్సి ఉన్నదని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. బెంగళూరు, ముంబై, పుణె, ఇండోర్, రాయ్‌పూర్, హైదరాబాద్ బ్రాంచ్‌లు ఉండగా.. 800 మంది వరకు బాధితులు ఉంటారని దాదాపు రూ.5 కోట్ల వరకు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బెంగళూరులో ఉండే రైల్ వరల్డ్ ఇండియా కంపెనీ డైరెక్టర్ ప్రకాశ్ సింగ్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఒలింపిక్ డే రన్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్

హైదరాబాద్, ఆట ప్రతినిధి జూన్ 19: మొబైల్ ఫోన్లలో వీడియో గేమ్‌లకు పరిమితం అవుతున్న చిన్నారులను ఆటల వైపు మళ్లించేలా క్రీడా సంఘాలు నడుము బిగించాలని ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన తెలంగాణ ఒలింపిక్ క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో మహేశ్‌కుమార్‌ను ఒలింపిక్ డే రన్ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 23న ఒలింపిక్ డే రన్ (గ్రేటర్ హైదరాబాద్‌లోని పది కేంద్రాల నుంచి భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో బాబు రావు సాగర్, ప్రేమ్‌రాజ్, మధు, మహేశ్‌సాగర్, జగన్మోహన్‌గౌడ్, వెంకటేశ్, విజయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

HDFC BANK We understand your world

HDFC బ్యాంక్ లిమిటెడ్

డిమాండ్ నోటీస్

హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 013.
రీజనల్ ఆఫీస్: HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్సానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి వారు పొందిన రుణ సదుపాయం/ల తిరిగి చెల్లించుటలో విఫలమైన మరియు వారి రుణ ఖాతా **06-04-2024న నిరర్థక ఆస్తి (NPA)**గా వర్గీకరించబడిన దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద **HDFC బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, చివరిగా తెలిసిన వారి చిరునామాలకు (సదరు నోటీసు) **13-06-2024న** సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కాని, వాటిలో కొన్ని అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారులకు తెలియజేయడమైనది.

రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది & NPA తేదీతో మొత్తం
1. **హాట్‌కేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)**, దాని డైరెక్టర్లచే ప్రాతినిధ్యం వహించబడుతుంది. సర్వే నెం. 148, రామలింగంపల్లి గ్రామం, బొమ్మలరామారం మండలం, నల్లగొండ జిల్లా, తెలంగాణ, ఫోన్ నెం. 040-48513030, ఇ-మెయిల్ ఐడి: taxation@hotcrete.in, hotcrete@gmail.com **మరియు: హాట్‌కేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని డైరెక్టర్లచే ప్రాతినిధ్యం వహించబడుతోంది, ప్లాట్ నెం. 12, సర్వే నెం. 152/7, ఫ్లాట్ నెం. 101, డెక్కన్ టవర్స్, రాఘవ కాలనీ, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500 009, ఫోన్ నెం. 040-48513030, ఇ-మెయ